నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 4 ఏప్రిల్ 2023

హాత్ సే హాత్ జోడోయాత్ర ప్రారంభం



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామంలో ఆత్ సే హాత్ జోడోయాత్రలో భాగంగా రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ పార్టీ దరఖాస్తుల స్వీకరణ ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా టీపీసీసీ జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం విస్మరించినందుకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమన్నారు. మన దేశ సామాజిక సాంస్కృతిక నిర్మాణం విభజన శక్తుల చేతుల్లో నలిగిపోతుందన్నారు.మన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది.నిత్యవసర ధరలు పెరుగుదల నిరుద్యోగం ప్రజల ఆశలను నిరాశగా మార్చాయి. భారత్ జోడోయాత్ర అన్యాయానికి వ్యతిరేకంగా, భారత ప్రజల గొంతులను ఏకం చేస్తున్నా ఉద్యమం అని తెలియజేశారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివద్ధి అంతా ఒక కేసీఆర్ కుటుంబానికి పరిమితమైందని ధ్వజమెత్తారు. జడ్చర్ల నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా పాటుపడతానని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

రాజాపూర్ :రాజాపుర్ మండల కేంద్రానికి చెందిన చాకలి లక్ష్మమ్మ(65) అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ఈ విషయన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపారు. ఆయన స్పందించి వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేసి అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా 5000 /- రూపాయలు ప్రకటించి బాధిత కుంటుబానికి యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల్ అధ్యక్షులు రాజపుర్ సర్పంచ్ కొప్పెరి బాచ్చి రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల్ అధ్యక్షులు హన్మగళ్ల నర్సింలు, డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, రాజాపూర్ మండల్, ఉపాధ్యక్షులు రచమల్ల యాదగిరి, నర్సింలు, శంకర్, వనపర్తి సత్తయ్య, నజీం, పాలకొండ నవీన్, వెంకటయ్య, శేఖర్, నరేష్, నర్సింలు, వెంకట్రావ్, లక్ష్మయ్య, మహిపాల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తీరు మారని ..
పాలమూరు వలసలు

- ఆగిన ఉపాధి పనులు
- పడమటి పాలమూరు జిల్లా నుండి అధికం
- గిరిజనులు, దళితుల్లోనే అధికం
- వేసవిలో మరింత పెరగనున్న వైనం
- వలసల నివారణ కోసం పనిహక్కును రాజ్యాంగ బద్ధం చేయాలి

పాలమూరు వలసల తీరు మారింది. పాలమూరు పచ్చపడిందని చెబుతున్న నాయకులకు పడమటి పాలమూరు దయనీయ స్థితి కనబడటం లేదు. ముఖ్యంగా గ్రామాలల్లో గుంపు మేస్త్రీలు కూలీలను ప్రాజెక్టుల కింద పనులు చేయించడానికి తీసుకెల్లేవారు.ఇప్పుడు ఇప్పుడు గుంపు మేస్త్రీల వ్యవస్థ కనుమరుగయ్యినా...వ్యక్తి గతంగా ఉపాధి లేక నేటికీ వలసలు కొనసాగుతూనేఉన్నాయి. ముఖ్యంగా ఉపాధి పనులు ఆగిపోవడంతో జిల్లాలో వలసలు పెరుగుతున్నాయి.వలసలు పోతున్నవారిలో అధికంగా గిరిజనులు, ఎస్సీలే అధికంగా ఉన్నారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి పాలమూరు జిల్లాలో పుష్కలంగా సాగు నీరు వచ్చి భూములు పచ్చపడ్డాయని పాలకులు చెబుతున్నారు. మొత్తం 23 లక్షల ఎకరాల సాగు భూమి ఉంటే అందుకే ఇప్పటివరకు స్థిరీకరించిన భూమి కేవలం 4.50 లక్షల ఎకరాలు మాత్రమే. అదీ వర్షాకాలంలోనే సాగవుతోంది. రబీలో రెండున్నర లక్షల ఎకరాలకు మించి సాగు కాదు. ఈదశలో జిల్లాలో వ్యవసాయేతర పనులేవి జరగడం లేదు. గతంలో అధికారిక లెక్కల ప్రకారమే 14 లక్షల మంది వలసలు పోయేవారు. ఇప్పుడు 10 లక్షల మంది వలసలు పోతారని వ్యవసాయ కార్మిక సంఘం వారి లెక్కలు చెబుతున్నాయి. మహబూబ్‌నగర్‌జిల్లా పరిధిలోని మహమ్మదాబాద్, గండీడ్, దేవరకద్ర హన్వాడ మండలాల పరిధి నుండి అధికంగా వలసలు పోతున్నారు.మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గునిగుంటతాండ, మదిరమీదితాండ, బోరింగ్‌తండాల నుండి సమారు 10 వేల మంది వలసలు పోయినట్టు సమాచారం. వీరంతా గతంలో ఓ గుంపు మేస్త్రీ పనులకు తీసకెల్లేవారు. ఇప్పుడు గుంపు మేస్త్రీలు తగ్గి వ్యక్తిగతంగా హైదరాబాద్, ముంబాయి, దుబాయి మస్కట్ వంటి ప్రాంతాలకు వలసలు పోతారు. మేస్త్రీ, సెంట్రింగ్, పాలీస్ వంటి పనులు చేస్తారు. నంచర్ల గ్రాం నుండే సుమారు 1000 మందికి పైగానే వలస పోయినట్లు తెలుస్తోంది. దళిత వెంకటయ్య ఇంటికి తాళం వేసి ఇంటిల్లిపాదులు ముంబాయి పోయారు.మరో గిరిజన బాల్య కటుంభం వలసలు పోయారు.ఇంటికి తాళం వేసి కుటుంభం అంతా వలసలు పోయినట్లు తెలుస్తోంది. గోపాల్‌పేట, తెలకపల్లితో పాటు ఖిలాఘణపూర్ , లింగాల మండలాల పరిధిలో వలసలు మరింత అధికంగా ఉన్నాయి. ఖిలాఘనపూర్ మండల పరిధిలోని దొడ్డికుంట తాండ, కొత్తపల్లి, కర్నె తండాల పరిధి ఆలమయ్య పల్లి తండాల నుండి అధికంగా వలసలు ఉంటాయి. ఈ వలసలను నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో పాలకులు పూర్తిగా విఫలమౌతుననట్లు పలువురు విమర్శిస్తున్నారు..

ఉపాధి నిల్

జిల్లాలో ఉపాధి హామీ చట్టం ఆటకెక్కినట్లయ్యింది.చట్టం నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 9 లక్షల మంది ఉపాధి కార్మికులు ఉండగా 2022-23 ఆర్థిక సంవత్సరానకి కేవలం 1.25 మందికి మాత్రమే ఉపాది పనులు చూయించారు. బడ్జెట్‌లో భారీ కోతలు పెట్టారు. దీంతో గ్రామాలలో ఎక్కడా ఉపాది పనులు జరగడం లేదు. పల్లె వనాలతో పాటు నర్సరీలలో గ్రామంలో ఇద్దరికి మాత్రమే పనులు చూయిస్తున్నారు. గతంలో చేసిన పనులకే నేటికీ కూలీలకు వేతనాలు ఇవ్వడం లేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీ చట్టానికి నిధులు పెంచి అడగిన ప్రతి కూలీకి పనులు చూయించాలని పలు పార్టీలు ప్రజలు కోరుతున్నారు.

వలసల నివారణ కోసం పనిహక్కును రాజ్యాంగ బద్ధం చేయాలి

తెలంగాణతో పాటు కేంద్రం సైతం పనిహక్కును గుర్తించడం లేదు. అనేక దేశాలలో ఉద్యోగ బద్రత పాలకులే చూయిస్తారు. డెన్మార్క్ వంటి దేశాలలో పనిహక్కును పాలకులదే బాధ్యత. ఇక్కడ బడ్జెట్‌లో లక్షల కోట్లు కేటాయిస్తు... విద్య, ఉపాధి కోసం నిధులకు కోతలు పెడుతున్నారు. ముఖ్యంగా ప్రధాని మోడి వ్యవహరిస్తున్న తీరు చూస్తే..బాదనిపిస్తోంది.ఇప్పటికైనా తెలంగాణతో పాటు కేంద్రం సైతం విద్య, ఉపాది, పని హక్కులను రాజ్యాంగ బద్ధం చేయాలి.లేనిచో దేశంలో ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతాయి.

దాక్టర్ హరగోపాల్, ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య : మంత్రి



మహబూబ్ నగర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన మహావీరుడు దొడ్డి కొమురయ్య అని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య.. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన పోరాటంలో పెత్తందారీ వ్యవస్థపై తిరగబడిన విప్లవ వీరుడని, తెలంగాణ సాయుధ పోరాటంలో మొట్టమొదట రక్తం చిందించి, ఉద్యమానికి నెత్తుటి తిలకం దిద్ది వీరమరణం పొందాడని మంత్రి తెలిపారు. తెలంగాణ రైతుల సాయుధ పోరాటంలో తూటాలకు బలైన మొదటి వ్యక్తి దొడ్డి కొమురయ్యని అన్నారు. చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాటంలో ముందున్న వ్యక్తి అని, ఆరోజు ప్రారంభమైన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహవీరుడని అన్నారు. ఆనాటి దొరల గడిలను బద్దలుకొట్టి, తెలంగాణకు నాంది పలికాడని కొనియాడారు. ఎంతోమంది మహనీయులు పోరాటాలను చేసి తెలంగాణకు కృషి చేస్తే వారికి ఎలాంటి గుర్తింపు లేకుండా పోయిందన్నారు. సమైక్య రాష్ట్రంలో కనీసం ఆయన చరిత్రను కూడా ప్రపంచానికి తెలియకుండా చేశారని... ఆ మహనీయుని జయంతిని అధికారికంగా జరుపుకునే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అందుకు అవకాశం కల్పించినందుకు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత అలాంటి మహనీయుల జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించే ఏర్పాట్లు తమ ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర రాజధానిలో అన్ని కులాల ఆత్మగౌరవ భవనాలను ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. దేశం కోసం, జాతి కోసం కృషి చేసిన మహనీయుల కృషిని అన్ని వర్గాల వారు కొనియాడాలన్నారు. వచ్చే సంవత్సరం నాటికి జిల్లాలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఏర్పాటు చేయడమే కాకుండా, వారి చరిత్రలను వెలికి తీస్తామని అన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, విటల్ రావు ఆర్య లక్ష్మీ నరసింహులు యాదవ్, వెంకట నరసయ్య యాదవ్, చందు యాదవ్, సాయిలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించండి





మహబూబ్ నగర్ : జిల్లాల్లో ప్రజల నుండి ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు .ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజలు సమర్పించే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడమే కాకుండా, వాటిని ఎప్పటికప్పుడే పరిష్కరించాలని అన్నారు .ముఖ్యంగా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చూడాలని, సాధ్యం కాని నిపక్షంలోనే పై అధికా రులకు నివేదించాలని చెప్పారు.అదే విధంగా మండల స్థాయిలో పరిష్కార మయ్యే ఫిర్యాదులు అక్కడే పరిష్కరిస్తే లబ్ధిదారులు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం ఉండదని, దీని వల్ల వారికి సమయం,డబ్బు ఆదాఅవుతాయని కలెక్టర్ తెలిపారు.ఈ సోమవారం భూముల సర్వే కి సంబంధించిన దరఖాస్తులు, భూములకు సంబంధించిన దరఖాస్తుల తో పాటు, మున్సిపాలిటీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్య .సీతారామారావు ,జడ్పీ సీఈవో జ్యోతి ,డిఆర్‌డిఓ యాదయ్య ఆర్డీవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

నేడు సిపిఐపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మంగళవారం ఉదయం 11 గంటలకు కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు పెద్దకొత్తపల్లి మండల సిపిఐ పార్టీ బొల్లెద్దుల శ్రీనివాసులు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం బాల నరసింహ ముఖ్య అతిథు లుగా హాజరవు తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండలం లోని వివిధ గ్రామాల సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శిలు, కౌన్సిల్ సభ్యులు, సానుభూతిపరులు అదే సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

'నిఖితది ముమ్మాటికీ హత్యే'

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి :అమ్రాబాద్ మండలం మన్ననూర్ గురుకుల విద్యార్థిని నిఖితది ముమ్మాటికి హత్యనేనని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, (ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ (ఎం ఎస్ పి)వ్యవస్థాపక అధ్యక్షుడు మందకష్ణ మాదిగ అన్నాడు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు నివాసంలో అఖిలపక్ష పార్టీలు,దళిత సంఘాల నాయకులతో కలిసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష మీటింగ్ లో భాగంగా విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)మహాజన సోషలిస్టు పార్టీ (ఎం ఎస్ పి)వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ మన్ననూర్ గురుకులంలో ఏడవ తరగతి చదువుతున్న నిఖితకు గాని,ఆమె కుటుంబానికి గాని ఆత్మహత్య చేసుకునేంత బాధలు,కష్టాలు గాని లేవన్నారు.నిఖిత ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించిన గదిని నేను దాదాపు గంటపాటు పరిశీలించానని తెలిపారు.నిఖిత ఉన్న ఎత్తుకు టేబుల్ ఎక్కి ఫ్యాన్ కి ఉరి వేసుకుని అవకాశం లేదన్నారు. నిఖిత ఉరివేసుకున్నదని చిత్రీకరించిన గదిలో 9,10 నెంబర్ గల పెద్ద పాదాల చెప్పుల అచ్చులను నిఖిత తండ్రి గుర్తించి పోలీసులకు విషయం చెప్పినా పోలీసులు మాత్రం పట్టించుకోలేదు అని అన్నాడు.నిఖిత తల్లిదండ్రులు ఆత్మహత్య కాదు ఇది హత్య అని అనుమానాలు వ్యక్తం చేసినప్పుడు ఆ గదిని సిజ్ చేసి ఉంచి, ఎంక్వయిరీ తర్వాత గదిని తెరవాల్సిన పోలీసులు ఆ గదిలో ఎలాంటి ఆనవాళ్లు లేవు అని గదిని తెరిచి శుభ్రం చేయడంలోనే నిఖితను కొట్టడం వలననే చనిపోయిందని తెలిసి పోతుందన్నాడు.నిఖిత హత్య ఘటన వెలుగు చూసిన 48 గంటల్లోనే సోషల్ మీడియాలో వెలుగు చూసిందన్నారు.నిఖితది ఆత్మహత్య అయినప్పుడు రాత్రికి రాత్రి పోస్టు మార్టం చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించాడు. రాష్ట్ర కన్వీనర్,సీనియర్ జర్నలిస్ట్ తెలుగు సత్తా ఎడిటర్ బండి విజయ్ కుమార్,మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వంకేశ్వరం, నిరంజన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు వంగ లక్ష్మణ్ గౌడ్, ఎమ్మార్పీ ఎస్ జాతీయ కార్యదర్శి కోళ్ల శివ,రాష్ట్ర నాయకులు కాశన్న, ప్రజానాయకుడు జా సంఘాల నాయకులు .

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం : మంత్రి

నవతెలంగాణ- హన్వాడ



ప్రజల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు యువజన శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం దాచేపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన టీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలల్లో 100 ఓటర్లకు ఎంపికైన ఇంచార్జులు తమకు కేటాయించిన ఇండ్ల దగ్గరికి వెళ్లి తెలంగాణ ప్రభుత్వం అందించిన ప్రభుత్వ పథకాలు వివరించాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు యువజన పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు 70 ఏండ్లు పరిపాలించిన గత పాలకులు ఎలాంటి అభివృద్ధి చేశారో మీరు చూశారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తొమ్మిదేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిందో తెలుసన్నారు. ఒక్కో గ్రామానికి కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు పక్కా ప్రభుత్వ భవనాలు తో పాటు ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం వచ్చిందన్నారు. ఆసరా పెన్షన్లు కళ్యాణ లక్ష్మి రైతుబంధు రైతు బీమా వంటి పథకాలతో ప్రజలు నేడు సంతోషంగా ఉన్నారన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఇప్పటినుండి ప్రతి గ్రామానికి వస్తానని గ్రామ ప్రజలతో చర్చించి వారికి అవసరమైన పనులను చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి గొర్రె కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు శాంతన్న యాదవ్, జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి, ఎంపీపీ బాలరాజ్ ,జిల్లా కోఆప్షన్ నెంబర్ అన్వర్ హుస్సేన్ ,మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజు యాదవ్, రైతు సమితి జిల్లా డైరెక్టర్ కొండ లక్ష్మయ్య ,మండలం నాయకులు సర్పంచులు, ఇంచార్జులు పాల్గొన్నారు.

నీళ్లు, నిధులు, నియామకాలు కల్పించడంలో బీఆర్ఎస్ విఫలం : ప్రొఫెసర్ హరగోపాల్



మహబూబ్ నగర్ : ఏ లక్ష్యం కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్లు ,నిధులు, నియామకాలు కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని ప్రొఫెసర్ హరగోపాల్ ఆరోపించారు. మంగళవారం బాలాజీ నగర్ లోని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి స్వగృహంలో ఆయనతో కలిసి మీడియాతో మాట్లాడినారు. పత్రికలు ఇప్పటికీ క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెలికి తీయడంలో సఫలం అవుతున్నాయని వాటిపైన జిల్లాలో పాలమూరు అధ్యయన వేదిక ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ పోరాటంలో నీళ్లు అంటే తెలంగాణ నిధులు అంటే తెలంగాణ నియామకాలు అంటే తెలంగాణ వస్తేనే పరిష్కారమని చెప్పిన పాలకులు గడచిన ఎనిమిదేళ్ల పాలనలో కల్పించడంలో ఘోరంగా విఫలం అయినాయని ఆరోపించారు. పాలమూరు కరువు కోరల నుండి విముక్తి కావాలంటే కృష్ణా నదిలో వాటా తీసుకొని జూరాల బ్యాక్ వాటర్ ద్వారా ఎత్తిపోత పథకం చేపట్టి ఎగువ పాలమూరు మొత్తానికి తాగునీరు సాగునీరు ఇవ్వొచ్చని పాలమూరు అధ్యయన వేదిక అనేకసార్లు పాలకుల దృష్టికి తీసుకెళ్లిన విషయం ఆయన గుర్తు చేశారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయాన్ని పట్టించుకోకుండా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలం ద్వారా చేపట్టి మధ్యలోనే వదిలేశారని అది నేడు చట్టంలో ఇరుక్కుని ముందుకు సాగడం లేదని వారు అన్నారు. మొదటి ప్రాధాన్యత ఈ ప్రాంతానికి ఇవ్వాల్సిన మన ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇచ్చి ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్లు జరిగిన పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించి రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు సిట్టు కానీ సిబిఐ కానీ ఈడీ కానీ అధికారంలో ఉన్న పార్టీలకు మాత్రమే లాభం చేకూరుస్తాయని అనేక విషయాల్లో బయటపడ్డ విషయం ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాధించుకున్న నిరుద్యోగుల కలలు నిజం కావాలంటే ఉపాధి కల్పన గ్యారెంటీ చట్టాన్ని చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాని పూర్తిగా పట్టించుకోవడంలేదని మన విద్య ప్రపంచ దేశాలతో పోటీ పడడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద రాజకీయాలకు ప్రజలు అవకాశం ఇవ్వద్దని ప్రజలంతా చైతన్యవంతులై లౌకిక ప్రభుత్వాలని గెలిపించాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కరీంనగర్ రాఘవాచారి శంకర్ వామన్ కుమార్ పాల్గొన్నారు.

జగ్గ నాయక్, నరేష్,రవి, సత్యమ్మ చంద్రకళ, నాగలక్ష్మి, సునీత,పద్మ,లక్ష్మి, వరలక్ష్మి, ఇందిరా, కవిత,నాగమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కొట్టాలను తిప్పి కొట్టాలి



మిడ్జిల్ : భారత రాజ్యాంగం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని అలాంటి రిజర్వేషన్ ఫలాలను పేద ప్రజలకు అందకుండా భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కొట్టాలను మేధావులు ప్రజలు తిప్పి కొట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పరశురాములు అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ పరిరక్షణకై ఏప్రిల్ 2 తారీకు నుండి 30 తారీఖు వరకు జిల్లా వ్యాప్తంగా పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్ర సోమవారం మిడ్జిల్, బోయిన్పల్లి వాడియాల మున్ననూర్ రామ్ పేట కొత్తపల్లి గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్, కెవిపిఎస్ జిల్లా నాయకులు నాగరాజు, శంకర్, బాల్ చెన్నయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధు, జయరాములు ,ఆండాలు ,సుందరమ్మ, శ్రీను, మహేష్ నరేందర్ , రవికుమార్, చింటూ, జంగయ్య భాస్కర్ వెంకటేష్ పాల్గొన్నారు.

చేనేత హస్తకళలను ఆదరించాలి: మున్సిపల్ చైర్మన్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

చేనేత, హస్తకళలను ఆదరించాలని మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు అన్నారు. జిల్లా కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎక్స్ పో ప్లాజాలో స్వదేశీ హ్యాండ్ క్రాఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'చేనేత హస్తకళల ప్రదర్శనను సోమవారం మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగంలోని ఉత్పత్తులు నాణ్యత, మన్నికకు మారుపేరని అన్నారు. జిల్లా కేంద్రంలో అందరికి అందుబాటులో చేనేత, హస్త కళా ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచి అమ్మడం అభినందనీయం అన్నారు.

ప్రజలు చేనేత, హస్తకళా ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వదేశీ హ్యాండీ క్రాఫ్ట్ సొసైటీ ఆర్గనైజర్ కె.చిరంజీవి మాట్లాడుతూ చేనేత హస్తకళ ప్రదర్శనను ఈనెల 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హస్తకళల ప్రదర్శనలో వివిధ రకాల చేనేత వస్త్రాలతోపాటు పోచంపల్లి, నారాయణపేట, గద్వాల, వెంకటగిరి జరీ చీరలు, మంగళగిరి, గుంటూర్ చీరలు, సిల్క్ కాటన్ చీరలు, చందేరి పాటూర్ చీరలు, కాటన్ ప్రింటెడ్ చీరలు, చేనేత దుప్పట్లు, బంజార, గాగ్ర డ్రెసెస్, సోఫా కవర్స్, టవల్స్, నర్సాపురం లేసులతోపాటు ఖాదీ మెటీరియల్సు ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

మహబూబ్ నగర్ : ప్రభుత్వ వైద్యరంగంలో థర్డ్ పార్టీ కింద దశాబ్దాల తరబడి సేవలందిస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులను ప్రభుత్వం తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం మహ బూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శానిటేషన్ పేషంట్ కేర్, సెక్రటరీ, సూపర్వైజర్ విభాగాల కార్మికుల విస్తత స్థాయి సమావేశం ఆసుపత్రి సమావేశం మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతు ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు అనేక విపత్తులను ఎదుర్కొంటూ ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తు ప్రభుత్వ వైద్య రంగానికి వెన్నెతెస్తున్న పారిశుద్య భద్రత పేషంట్ కేర్ సిబ్బంది చాలీచాలని వేతనాలతో ఎప్పుడు ఊడిపోతాయో తెలియని భద్రత లేని ఉద్యోగాలతో దినదిన గండంగా బతుకులు మారాయని అన్నారు. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు 15600 అందిస్తామని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ దగుల్బాజీ దోపిడి కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా కార్మికుల వేతనాలలో పిఎఫ్,ఈఎస్ఐ చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో టెండర్ నిబంధనల ప్రకారం 204 మంది కార్మికులు ఉండాల్సి ఉండగా కేవలం 150 నుండి 160 మంది వరకే కార్మికులు సంఖ్య ఉన్నదని దీనితో కార్మికులపై పని భారం అధికమై శ్రమ దోపిడీతో పాటు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనరల్‌ఆసుపత్రి బ్రాంచ్ నేతలు బి. చెన్నయ్య, యాదగిరి, బాలకోటి, రంగన్న, దేవానంద్, పద్మ,రాఘవేందర్, యాదయ్య, యుగంధర్ రెడ్డి,యాదగిరి, కష్ణ,శ్రీను, మల్లేష్,భీమయ్య, అంజలయ్య, జగ్గ నాయక్, నరేష్, రవి, సత్యమ్మ చంద్రకళ, నాగలక్ష్మి, సునీత,పద్మ,లక్ష్మి, వరలక్ష్మి, ఇందిరా, కవిత,నాగమ్మ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఢిల్లీ తరలివెళ్లిన నాయకులు


ఆత్మకూరులో

ఆత్మకూరు / వీపనగండ్ల : ఏప్రిల్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరుతున్న వారికి సంఘీభావంగా వివిధ సంఘాల నాయకులు సోమవారం వీడ్కోలు పలికారు. అమరచింత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీ వెంకటేష్‌లు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ విధాలను ఎండ గోడుతూ ఈ నెల 5నఢిల్లీలో జరిగే భారీ ప్రదర్శనకు కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఏబుచ్చన్న, జిల్లా నాయకురాలు అనం తమ్మ, చందు ,రవి, సంసోన్, రాఘవ, శ్రీను, మల్లేష్ ,మోష, రాము, చిట్టెమ్మ పాల్గొన్నారు. వీపనగండ్ల, గోవర్ధనగిరి, పెద్దదగడ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి బాబు పాషా నాయకులు పడిగన్న కృష్ణయ్య శంకర్‌భాను సీఐటీయూ నాయకులు దర్గా స్వామి తరలి వెళ్లారు.

ప్రజావాణికి 15 ఫిర్యాదులు



వనపర్తి రూరల్ : జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 15ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి తెలిపారు. ఫిర్యాదు దారులతో ఆమె స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఫిర్యాదు దారులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణికి భూములకు సంబంధించి 6, బార్యాభర్తలకు సంబంధించి 5, పరస్పర దాడులకు సంబంధించి 4 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

హామీని నిలబెట్టుకోవాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి

నవతెలంగాణ - వనపర్తి

రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. బ్యాంకులలో రైతులు తీసుకున్న రుణాలకు సంవత్సరం లోపు రెన్యువల్ చేయించుకోక, అధిక వడ్డీలు కట్టవలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు ఇప్పుడు రూ. 90 వేల రుణ మాఫీ చేస్తానని చెప్పి ఇంతవరకు బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. కొందరు రైతులు బ్యాంకులకు వెళ్లి ప్రభుత్వం రూ.90 వేల వరకు రుణమాఫీ చేస్తానని చెప్పిందని, మిగతా మిగిలిన అప్పు చెల్లి స్తాము తమ రుణం క్లోజ్ చేయమని బ్యాంకు అధికారులని అడిగితే ప్రభు త్వం ప్రక టించిన డబ్బులు ఇంతవరకు రాలేదని చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్ప టికైనా ఇచ్చిన హామీ మేరకు.. లక్ష రూపాయల అసలు, వడ్డీతో సహా బ్యాంకు లకు చెల్లించి హామీని నిలబెట్టుకోవాలన్నారు. రైతులను డిఫాల్ట్ కాకుండా చేయాలని కోరారు. మాఫీ చేయని పక్షంలో రైతులు ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు.

న్యాయవాదుల నిరసన



వనపర్తి : ఢిల్లీలో న్యాయవాదిని హత్య చేయడం పట్ల వనపర్తి లోని న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి కోర్టు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాదులను హత్య చేయడం దారుణమని ఇందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మోహన్ కుమార్ యాదవ్, భరత కుమార్, బాల నాగయ్య, డీ కృష్ణయ్య, ఆంజనేయులు, ఉత్తరయ్య, పురుషోత్తం, మహేశ్వర్ రెడ్డి, కృష్ణమోహన్, మునగారి కృష్ణ పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం



ఆత్మకూరు : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మండల కమిటీ, చిట్టెం యువసేన ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, మున్సిపల్ చైర్ప ర్సన్ గాయత్రి రవికుమార్ సోమవారం అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వేసవి తాపం నుంచి కొంతవరకు ఉపశమనం పొందేందుకు ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంబలి కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, వైస్‌చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, తాహసీల్దార్ సింధుజ, మండల పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్, మున్సిపల్ కౌన్సిలర్లు చెన్నయ్య ,రామకృష్ణ ,పోషన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మి కాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అలివేలు బీసన్న, నాయకులు కర్రే శ్రీను, గోపాల్ యాదవ్, పంచాయతీరాజ్ ఈఈ. ధర్మరాజు, మైనార్టీ నాయకులు, రియాజ్ అలీ, దండుశ్రీనివాసులు, సూరిబాబు, మహమ్మద్, నాయకులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ప్రారంభం



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో కంటి వెలుగు ప్రారంభించాలని మార్చి 31న వ్యవసాయ కార్మికసంఘం పిలుపుమేరకు "నవ తెలంగాణ" ప్రచురించింది. ఈ వార్తకు స్పందించిన పురపాలక వర్గం, వైద్య సిబ్బంది సోమవారం అమరచింత పట్టణంలోని ఒకటో వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ మంగమ్మ కమిషనర్ మహమ్మద్ ఖాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం జిల్లా అధికారి సౌభాగ్య లక్ష్మి, సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్ , బీఆర్ఎస్ నాయకులు ఎస్.ఏ రాజు, నాగభూషణం గౌడ్ పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

వీపనగండ్ల : కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. మండలంలోని బొల్లారం గ్రామంలో కంటివెలుగును ఎంపీపీతో పాటు వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ , సర్పంచ్ పద్మ,ఎంపీటీసీ కవితలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో ఆప్తలామిక్ డాక్టర్ వినీల , డాక్టర్ గోపాల్ , వైద్య సిబ్బ ంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు , సుదర్శన్ రెడ్డి , రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యే సీతక్కకు వినతి

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామంలో ఇందిర గాంధీ విగ్రహ ఆవిష్కరణకు వచ్చిన ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు ఆ పార్టీ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలు మండలాలు ఏర్పాటు ప్రక్రియ చేప ట్టిన సందర్భంగా ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ చేయాలని వివిధ సం ఘాలతో వందరోజుల దీక్ష చేపట్టామని, అనంతరం గత ఎమ్మెల్యే ఎలక్షన్లో ఆత్మకూరుకు వచ్చినా మంత్రివర్యులు హరీష్‌రావు ,మక్తల్ ఎమ్మెల్యే టీ ఆర్ఎస్‌ను గెలిపిస్తే ఆత్మకుర్‌ను రెవెన్యూ డివిజన్, బస్ డిపో, చెరువును మినీ ట్యాంక్ బండ్ , ఆత్మకూరు ప్రభుత్వ దవాఖానను 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీలు అమలుకు నోచుకోవడంలేదని పేర్కొన్నారు. ఆయా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ,అసెంబ్లీలో ప్రస్తా వించాలని ఎమ్మెల్యే సీతక్కను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరమేష్ , పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు , మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్‌గౌడ్, నాయకులు రహమతుల్లా, గంగదోమ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి

అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఐ డీ ఓ సీ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం (65) దరఖాస్తులు రాగా, అందులో రెవెన్యూ సంబంధిత సమస్యలపై, ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

చిరుధాన్యాలను ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.





సోమవారం జిల్లా సమీకృత కార్యాలయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషణ పక్షం ముగింపు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, కలెక్టర్ , జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, సీడబ్ల్యూసీ చైర్మన్ అలివేలమ్మ , జిల్లా అధికారులు డీ.ఈ.వో, డీ.ఆర్.డీ.ఓ, డీ.ఎంహెచ్ఓలు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు, ఈ సంవత్సరం చిరుధాన్యాల అవశ్యకతపై ప్రసం గించారు. ఆహారంలో చిరుధాన్యాలు ఎంతో ఆరోగ్యాన్ని స్తాయని అన్నారు. గర్భిణులు, బాలింతలు అనీమియా లో పంతో ఉండకూడదని, ఆరోగ్యంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అములు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో (5) మందికి సీమంతం కార్యక్రమాన్ని చేశారు. చిరుధాన్యాల అవశ్యకతపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహక ధృవపత్రాలు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు పోషణపై అవగాహన కల్పిస్తున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖా అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కొమరయ్య

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం ఐ డీ ఓసీ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్3న జన్మించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమడానికి భూమికోసం,భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి ఆయన అమరత్వమే ప్రధాన కారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మహనీయులను, పోరాట యోధులను స్మరించుకునే జయంతి,వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిం చుకోవడంజరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ జెడ్. పీ. చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


వనపర్తిలో..


ఆత్మకూరులో

కొమరయ్యకు ఘన నివాళి

ఆత్మకూరు : పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయం వద్ద తెలంగాణ సాయుధ పోరాటంలో మొదటి అమరవీరుడైన కొమురయ్య జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తాహసీల్దార్ సింధుజ ,డిప్యూటీ తాహసీల్దార్ చాణిక్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నరసింహా ,జయమ్మ, కార్యాలయ సిబ్బంది రాజేం ద్రప్రసాద్, నాగేంద్రప్రసాద్ వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

- మహాజన సోషలిస్టు పార్టీ వనపర్తి జిల్లా ఇన్‌చార్జి గంధం లక్ష్మయ్య



వనపర్తి రూరల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే దిశగా కేంద్రప్రభుత్వం కృషి చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ వనపర్తి జిల్లా ఇన్‌చార్జి గంధం లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు..ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యాలయాల ముట్టడిలో భాగంగా సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ ఎఫ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయన్ని ముట్టటించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ వనపర్తి జిల్లా ఇన్‌చార్జి గంధం లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి షెడ్యూల్ కులాల వర్గీకరణకు అనుకూలమని చెబుతూనే ఉన్నదని, కానీ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో ముందుకు సాగడం లేదని ఆరోపించారు. తమ ఈ నిరసనను జాతీయ స్థాయి నాయకులకు తెలపాలని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రాజా వర్ధన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజనగరం రాజేష్ ,జిల్లా కన్వీనర్ కొమ్ము చెన్నకేశవులు , ఎంఎస్ఎఫ్ నాయకులు గంధం గట్టయ్య, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి భాస్కర్, ఎస్సీ ఉపకులాల రాష్ట్ర కార్యదర్శి మీసాల నాగరాజు, సీనియర్ నాయకులు అజ్జపా లక్ష్మణ్, ఎర్రోళ్ల శేఖర్, కొమ్ము చెన్నయ్య ,అరుణ్ కుమార్, శ్యాం కుమార్, రామకృష్ణ, గంధం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీకి ఘన నివాళి

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో రాజారాం ప్రకాష్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ మార్క్ ఛత్రపతి శివాజీ యోధుడికి 343 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్,వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్లదేవన్న నాయుడు, గిరిరాజా చారిలు మాట్లాడుతూ.. ఛత్రపతి శివా జీ మరాఠా సామ్రాజ్యానికి పునాది వేశాడన్నారు. శివాజీ ఫిబ్రవరి 19, 1630న పూణేలోని శివనేరి కోటలో షాహాజీ జీజాబాయి దంపతులకు జన్మించారని తెలిపారు. అతని సైన్యంలో చాలా మంది ముస్లింలు పనిచేశారు. ఆయన కార్యాల యంలో,ఇబ్రహీం ఖాన్ ,దౌలత్ ఖాన్ నౌకాదళంలో ప్రముఖ స్థానాల్లో ఉన్నార న్నారు. సిద్ది ఇబ్రహీం ఫిరంగిదళానికి అధిపతిగా ఉన్నారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి నాయుడు .వైఎస్ఆర్సీపీ నాయకుడు వెంకటేష్, సుగురు రాము, దప్పు నాగరాజు, రాజేష్, వెంకటేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన

ఆత్మకూరు : జిల్లా అధికారి ఆదేశాల మేరకు.. మండలంలోని మోట్లపల్లి గ్రామంలో సోమవారం గ్రామంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళా జాత బృందం ఆధ్వర్యంలో క్షయవ్యాధి, కంటివెలుగు కార్యక్ర మాలపై ప్రజలకు పల్లెసద్దులు ,జానపద గేయాలతో ప్రజ లకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శరత్, గ్రామ కార్యదర్శి,సర్పంచ్, ఆరోగ్య సిబ్బంది, కళాజాత బృం దం లీడర్ వర్ధ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాపాయం తప్పించొచ్చు : వైద్యులు


వనపర్తి : సీపీఆర్ విధానంతో 60 శాతం రోగులను ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చునని డాక్టర్లు సాయినాథ్ రెడ్డి, మంజుల అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీ ఓ సీ కలెక్టరేట్ సముదాయంలో వివిధ కార్యాలయాల ఉద్యోగులకు సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ విధానం ఉంటే ఆకస్మాత్తుగా గుండె జబ్బులకు గురైన వారిని చేతులతో గుండెపై ఒత్తిడి పెంచుతూ నోటి ద్వారా శ్వాసను అందించే ప్రక్రి యను సీపీఆర్ విధానం అంటారని తెలిపారు. ఈ మధ్యకాలంలో యుక్త వయస్కులు, వృద్ధులు వాకింగ్ చేస్తూ, డాన్సులు చేస్తూ, వివిధ రకాల పనులలో ఒత్తిడి వల్ల అధిక రక్తపోటుకు గురవడం అలసిపోవడం వంటి సందర్భాల్లో ఆక స్మాత్తుగా గుండె నొప్పులకు గురికావడం వంటి ఘటనలు ఎన్నో జరుగు తున్నాయని గుర్తు చేశారు. అలాంటి సందర్భాల్లో ప్రాథమిక చికిత్సగా అందు బాటులో ఉన్న వ్యక్తులు పడిపోయిన వ్యక్తుల



గుండెను మరలా పనిచేసేలా చేసే ందుకు ఛాతిపై బలంగా సెకండ్ కి రెండు సార్లు చొప్పున రెండు,మూడు నిమి షాలు గట్టిగా నోటి ద్వారా గాలిని అందించి బతికించవచ్చు అ న్నారు. ఆపదలో ఉన్న వారిని రక్షించే సదు ద్దేశంతో అందరికీ అవగాహన కల్పించాలని ప్రభు త్వం ఆదేశించిందని పేర్కొన్నారు. సీపీఆర్ విధానంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీసు, ఆర్ అండ్ బీ, ఫైర్, వైద్య ఆరోగ్య శాఖ డిపార్ట్మెంట్ లతోపాటు అన్ని రంగాల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీపీఆర్ విధానాన్ని అమలు చేస్తూ బాధితులను కాపాడేందుకు 108 కు సమాచారం ఇచ్చి ఆసుపత్రికి చేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డాక్టర్ హరినాథ్‌లు సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు.

వివాదాస్పద భూమిపై అధికారుల పరిశీలన

పెబ్బేరు : మండలంలోని గుమ్మడం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 197,198 లలో పాత రెవెన్యూ రికార్డు ప్రకారం.. గ్రామ కంఠం కింద నమోదైన భూమిని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ పొలాన్ని పట్టా పొలంగా మార్చి విక్రయిస్తున్నారని గ్రామ యువకులు సోమవారం కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అట్టి సర్వే నెంబర్లను పరిశీలించడానికి తాహసీల్దార్ జయసింహ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ రామస్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి బాలరాజు వివాదాస్పద భూమిని పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో, ఫిర్యాదారులైన గ్రామ యువకులతో అధికారులు మాట్లాడి తమ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని మంగళవారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కూడా ఈ స్థలాన్ని పరిశీలిస్తారని గ్రామస్తులకు సూచించారు. గ్రామ కంఠం కింద ఉన్న సర్వే నెంబర్లను పట్టా భూమిగా ఎలా మారిందని



ప్రజలు అధికారులను నిలదీశారు. గ్రామ కమ్యూనిటీ అవసరాల కోసం, యువకుల క్రీడా ప్రాంగణం కోసం ఆ స్థలాన్ని గ్రామానికి ఉంచాలని గ్రామస్తులు కోరారు.

'పది' పరీక్షలు ప్రారంభం

వీపనగండ్ల : మండలకేంద్రంలోని జెడ్.పీ.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిపార్ట్మెంట్ అధికారి గోవిందు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 170 మంది విద్యార్థులకు అందరూ హాజరైనట్లు తెలిపారు.

అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల సీజ్

- ఎంఈఓ జయరాములు



పెబ్బేరు : అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల సీజ్ చేసినట్లు ఎంఈఓ జయరాములు పేర్కొన్నారు. సోమవారం పెబ్బేరు పట్టణంలో విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా గురుకుల కోచింగ్ కేంద్రాలు కొనసాగి స్తు న్నారన్న సమాచారం మేరకూ.. పట్టణ పరి ధిలో నాలుగుఅనుమతిలేని కోచింగ్ కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి నరసింహ నాయుడు , శంకర్ గౌడ్ , బుచ్చన్న రామకృష్ణ రెడ్డి కోచింగ్ కేంద్రాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అందులో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థు లను మంగళవారం తక్షణమేతల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారివారి స్వగ్రామాలకు పంపాలని ఆదేశించారు. లేనిచో నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్స్‌ను నడిపితే ఆర్టీఈ -2009 చట్టం సెక్షన్ 18 ప్రకాంం వారికి లక్ష జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. కలెక్టర్, విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు.. పెబ్బేరు మండల విద్యాధికారి, ఎం ఆర్సీ సిబ్బంది పట్టణంలో పర్యటించి అనుమతిలేని కోచింగ్ సెంటర్లను గుర్తించినట్లు తెలిపారు. కోచింగ్ కేంద్రాల్లో నాణ్యతలేని భోజనం పెడుతు న్నారని తల్లిదండ్రులు ఆరోపించారు. కార్యక్రమంలో ఎంఈఓ, సీఆర్పీ రాజశేఖర్, ఎంఐఎస్ వెంకటేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించే వారికి రాయితీ

ఆత్మకూర్ : మున్సిపాలిటీ ప్రజలు పురపాలక సంస్థల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను చెల్లించేవారికి ఐదు శాతం పన్ను రాయితీ కల్పిస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అందాయని మున్సిపల్ కమిషనర్ బీఎస్‌కే రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఇది ఈ నెల 30లోపు చెల్లించేవారికి రాయితి అవకాశం వర్తిస్తుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరానికి ఎలాంటి బకాయిలేని వారికి రాయితీ వర్తించదని పేర్కొన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి



వనపర్తి : కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో జిల్లాలోని వికలాంగులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు వినతులు అందజేసిన ఇప్పటివరకు కొన్ని సమస్యలను పెండింగ్ లోనే ఉంచారన్నారు. వికలాంగుల సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ఒక బహిరంగ సభ నిర్వహించి సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కనిమెట్ట బీమ ప్రభాకర్ శెట్టి, మోహన్, విజయ్ తదితరులు సాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



ఆత్మకూర్ : మదనపురం మండలంలోని నెలివిడి గ్రామానికి చెందిన బాలకృష్ణ తండ్రి చంద్రయ్య రూ.52,000/లు సోమవారం అందజేశారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్ఓసీని శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి తన చాంబర్లో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకం

వనపర్తి రూరల్ : తపాలా శాఖలో మహిళా సేవింగ్ సర్టిఫికేట్ కొత్త పథకాన్ని పోస్టల్ సూపరింటెండెంట్ దేవి రెడ్డి సిద్ధార్థ సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో పుట్టిన ఆడ పిల్ల మొదలుకొని వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ఉంటుందని రూ.100ల నుంచి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. కాలపరిమితి రెండేళ్లు ఉంటుందని, వడ్డీ రేటు 7.5 గా ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం..తపాల శాఖ వెబ్సైట్ అందుబాటులో ఉంచామని తపాలాశాఖ నుంచి పోస్టఇన్ఫో అనే మొబైల్ యాప్ ద్వారా పోస్ట్ ఆఫీస్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో పోస్ట్ ఇన్స్పెక్టర్ వనపర్తి ఆబిన్‌శర్మ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నాలా స్థలాన్ని కాపాడాలి- బిఎస్పీ.

నవ తెలంగాణ- కందనూలు

బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మోతిలాల్ కు వినతి పత్రం ఇచ్చారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీ రాజ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రమైన హౌసింగ్ బోర్డు కాలనీలో, దాదాపు 4కోట్ల విలువైన ప్రభుత్వ నాలా స్థలాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా, ఆ స్థలంలో మొదట వినాయక చవితి ఉత్సవాలు జరిపి – ఇప్పుడు ఏకంగా ఆ స్థలాన్నే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కబ్జా చేసుకున్నారని విమర్శించారు. కబ్జా చేసుకున్న స్థలంలో బిల్డింగ్ నిర్మించు కునేందుకు పుటింగులు పోసి, పిల్లర్ గుంతలు తవ్వారని తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే ఎంజేర్ తక్షణమే స్పందించి, ప్రభుత్వ నాలా స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో నాగర్ కర్నూల్ పట్టణంలో ప్రభుత్వ భూమి మొత్తం కబ్జాలకు గురి అవుతుందని ఆవేదన వెలి బుచ్చారు. అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ నాలా స్థలాన్ని కాపాడాలని జేసీ మోతిలాల్ ను కోరారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ మోతిలాల్

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 36 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో డిఆర్డీఏ పీడీనర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కందనూలు : సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 07 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

బాధితులకు సెల్ ఫోన్లు అందజేత

నవ తెలంగాణ- కల్వకుర్తి

వివిధ కారణాలతో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సెల్ ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ఆధారంగా ఫోన్లను కనుగొని సోమవారం పోలీస్ స్టేషన్లో బాధితులకు అందజేశారు. దాదాపు 80 వేల విలువైన ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో దివ్యాంగులు వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని అధికారులు సోమవారం తెలిపారు. 25 నుంచి 50 పడకలు వరకు వృద్ధాశ్రమం నిర్వహించవచ్చని తెలిపారు. వృద్ధాశ్రమం నిర్వహణకు 75 శాతం ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తుందని, 25 ఎన్జీవోల ద్వారా నిధులు సమకూర్చుకొని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. అందుకుగాను ఆసక్తి గల ఎన్జీవోలు ఏప్రిల్ 11వ తేదీలోగా జిల్లా వయవృద్ధులు వికలాంగుల శాఖ కార్యాలయంలో తమ వివరాలు సమర్పించాలని కోరారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది

పెద్దకొత్తపల్లి : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేద లై చికిత్సలు చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి, ప్రమాదవశాత్తు గాయపడిన వారికి సీఎం సహాయనిధి మెరుగైన చికిత్స నిమిత్తం కోసం ఎంతగానో ఉపయోగపడి ఒక వరం లా ఉపయోగపడుతుందని సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణ శర్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామానికి చెందిన దేవరపాగా సందీప్. వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలిసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సీఎం సహాయనిధి నుంచి 15500 రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి మంజూరు చేయించారు. ఇట్టి సీఎం సహాయనిధి చెక్కును సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణ శర్మ బాధిత కుటుంబానికి అందజేశారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న ఎమ్మెల్యే బీర్యం హర్షవర్ధన్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పవన్ కుమార్ శర్మ వార్డు సభ్యులు శంకర్, పలురు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వంగూరు వాసికి మహానంది జాతీయ పురస్కారం



వంగూరు : వంగూరు మండలం లోని పోతారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిలుక మంజుల రెడ్డికి తెలుగు వెలుగు ఉగాది పురస్కారం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రమేష్ సరస్వతి మాత ఉపన్యాసకులు డాక్టర్ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అందజేశారు. సేవ రంగాలలో విశిష్ట సేవలందించిన నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిలుక మంజుల రెడ్డికి మహానంది జాతీయ పురస్కారం లభించింది. తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో మాహానంది జాతీయ అవార్డుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ వంగాల శాంతి కృష్ణమాచార్యు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ యువజన అవార్డు గ్రహీత పోలోజు రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

రిజ్వానను తక్షణమే బురానోద్దీన్ పెళ్లి చేసుకోవాలి



బిజినపల్లి : రిజ్వానను తక్షణమే బురానోద్దీన్ పెళ్లి చేసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో యువతని మోసం చేసి నా వ్యక్తి ఇంటి ముందు యువతి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతి కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని ఎంగేజ్మెంట్ చేసుకొని కట్నం రూపకంగా ఒక కారు పది లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించుకోవడం జరిగింది అదేవిధంగా కట్న కానుకలు కారు పది లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. మా చెల్లెలు పెళ్లి అయిపోయాక పెళ్లి చేసుకుంటానని దాదాపుగా మూడు నాలుగు సంవత్సరాల పాటుగా ఆ యువతిని శారీరకంగా వాడు కొన్ని అలాగే తన బంధుమిత్రులు అందరికీ పరిచయం చేస్తూ తన భార్యగా ప్రచారంలో పెట్టుకోవడం జరిగింది ఎక్కువ కట్నం ఇస్తామంటే ఇంకో అమ్మాయిని ఎంగేజ్మెంట్ చేసుకొని ఈ అమ్మాయిని వద్దని ఇలా మూడు ఎంగేజ్మెంట్లు చేసుకున్న వ్యక్తి అయినా బురానోద్దీన్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు చట్టాలు ఉన్న అమలు చేయకపోవడం వలన ఇట్లాంటి వ్యక్తులు ఇష్టానుసారంగా వ్యవహరించడం వలన మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ మహిళకు రక్షణ కల్పించి ఆ అమ్మాయికి న్యాయం చేసి పెళ్లి చేయించాలని పెళ్లి చేయించేంతవరకు మహిళా సంఘం వారికి మద్దతుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివ వర్మ, ఆవాజ్ సంఘం జిల్లా నాయకులు ఎండి సలీం, బాబా, ప్రజా సంఘాల నాయకులు ఆది సోమనాథ్, కిరణ్, రామకృష్ణ, రామ్ చందర్, వంశీ, దండోరా నాయకులు రాము, రాముడు, తిరుపాల్ ,బాలు, కార్తీక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ -ఉండవల్లి

కర్నూలు జిల్లాకు సంబంధించిన మహేష్ అతను స్నేహితులు కలిసి భోజనం కోసం అలంపూర్ చౌరస్తా సమీపంలోని దాబా దగ్గర దాబా భోజనం చేసి తిరుగు ప్రయాణంలో ఉత్తర ఫుడ్స్ సమీపంలోని 44 జాతీయ రహదారి మీదగా డివైడర్‌కు ఢీకొని బలమైన గాయాలు అయినట్లు చికిత్స అనంతరం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు సంబంధించిన మహేషు స్నేహితులు కలిసి అలంపూర్ చౌరస్తా దాబా దగ్గర భోజనం చేసి స్నేహితులతో కలిసి తిరుగు ప్రయాణం చేశారు. ఆదివారం సాయంత్రం కాలం వెళ్లాలో ప్రయాణంలో ద్విచక్రం వాహనం నడుపుతున్న మహేష్ ఉత్తరప్రదేశ్ సమీపంలోని 44 జాతీయ రహదారి మీదుగా డివైండర్‌ను ఢీకొన్నది. దీంతో బలమైన గాయలైయ్యాయి. అనంతరం 108 అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. చికిత్స అనంతరం సోమవారం తెల్లవారుజామున మహేష్ మృతి చెందినట్లు వారు తెలిపారు. తల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రభుత్వ స్థలాలు దారాదత్తం...!

- రెండు కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలం పై వేలం సంఘం కన్ను...!
- పార్కు స్థలాన్ని కులసంఘానికి ఇవ్వద్దు కాలనీవాసులు . డిమాండ్

కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన బాధ్యత పాలకవర్గం అధికారులపై ఉంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు చేసినప్పుడు. సంబంధిత చట్టంలోని నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు 10 శాతం స్థలాన్ని ఇవ్వడం జరుగుతుంది .ఈ స్థలాలను ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగించవలసి ఉంటుంది. అచ్చంపేటలో నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీలకు ,మునిసిపాలిటీలకు ఇచ్చిన 10శాతం స్థలాలను కుల సంఘాలకు ,వృత్తి సంఘాలకు దాన దత్తం చేస్తున్నారు.



నవ తెలంగాణ అచ్చంపేట

పట్టణములోని తొమ్మిదవ వార్డు లో పార్క్ కోసం కేటాయించిన రెండు కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని వెలమ కుల సంఘానికి ఇచ్చేందుకు బారీ కుట్ర జరుగుతుంది. పార్కు కోసం కేటాయించిన ఖాళీ స్థలాన్ని కుల సంఘానికి ఇవ్వద్దంటూ శ్రీ నగర్ కాలనీవాసుల వారం రోజుల క్రితం క్మునిసిపల్ కమిషనర్ బలరాం నాయక్ కు వినతి పత్రం ఇచ్చారు. సర్వే నెంబరు 288,289లో కాలనీ వాసులకు పార్కు నిర్మాణం కోసం గతంలో ప్లాట్లు చేసిన వెంచర్ వారు గ్రామ పంచాయతీకి 10 శాతం స్థలాన్ని కేటాయించారు. పట్టణం విస్తరించింది భూమికి డిమాండ్ వచ్చింది దీంతో రెండు కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా చేసేందుకు రాజకీయ నాయకులు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే వినియోగించవలసి ఉంటుంది. నివాసం నివాస గృహాలు మధ్యన కుల సంఘానికి స్థలం కేటాయించడం వల్ల వాళ్లు ఫంక్షన్ హాల్ , కుల సంఘం సమావేశాలు నిర్వహించుకోవడానికి వినియోగించుకుంటారు. దీంతో కాలనీ ప్రజలకు ఇబ్బందులు పడతారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలకు ఉదయం సాయంత్రం వాకింగ్ చేయడానికి ఆహ్లాదకరమైన వాతావరణ కోసం పార్కు నిర్మాణం చేయాలని కాలనీవాసులు తిరుపతి రెడ్డి, లక్ష్మారెడ్డి ,కాశన్న, వెంకట్రాం, మాధవరావు, శంకర్, సత్యనారాయణ, శ్రీధర్ ,మద్దిలేటి, పాషా ,ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ ఖాళీ స్థలం వెలమ కుల సంఘానికి ఇవ్వాలని రాజకీయ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. దాన్ని విరమించుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించవలసిన రెండు కోట్లు రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని వెలమ సంఘానికి అప్పగించడంలో అంతర్యం ఏమిటోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంలో50 లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు పట్టణంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి..అదేవిధంగా ఇప్పటికే పాత బజార్ లోని గాంధీ బొమ్మ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఓ దేవాలయానికి దార దత్తం చేశారు. ఈ స్థలంలో అనుమతులు లేకుండా వ్యాపార సముదాయం షట్టర్లో నిర్మాణం చేశారు. ఇట్టి విషయంలో ఉన్న అధికారులు నిర్లక్ష్యం వహించారు మునిసిపాలిటీ వారే సెటర్లో నిర్మాణం చేస్తే ప్రతినిధుల మున్సిపాలిటీ ఆదాయం వచ్చే అవకాశం కూడా ఉంది.కానీ అధికారులు , పాలకవర్గం ఈ విధంగా ఆలోచన చేయడం లేదు. ఈ విషపైనా మునిసిపల్ అధికారులు అడిగిన సరైన సమాధానం చెప్పడం లేదు .దాటవేస్తున్నారు

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య



నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శాంత కుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కురుమయ్య జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. సోమవారం దొడ్డి కురుమయ్య జయంతి సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు.దొడ్డి కురుమయ్య చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర అని తలుచుకోగానే మొదటగా స్ఫురణకు వచ్చే వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ఆయన వీరత్వాలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీపీఆర్ఓ సీతారాం, డి సి ఓ పత్య నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీధర్ జి, దళిత సంఘాల నాయకులు జెట్టి ధర్మరాజు వంకేశ్వరం నిరంజన్ గూట విజయ్ కోళ్ల శివుడు, వార్డెన్ చెన్నయ్య, ఉపాధ్యాయుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 96 వ జయంతి ని పురస్కరించుకొని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని, అతని త్యాగం తెలంగాణ సాయు ధ పోరాటానికి తొలి మెట్టు అని అతని జీవితం నేటి యువతకు పోరాట స్ఫూర్తి, త్యాగనీరతి, విప్లవ గుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నాడు. దొడ్డి కొమురయ్య భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం పోరాడిన తొలి వీరుడు 19 సంవత్సరాలకే అసువులు భాసిన పోరాట యోధుడు. అతని జీవితం నేటి యువతకు పోరాట స్ఫూర్తి ని నేర్పుతుందన్నాడు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు వి రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను సోమవారం స్థానిక సర్పంచ్ ఎముక జంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.





ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమరయ్య భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ప్రాణాలకు తెగించి పోరాటం చేశారని గుర్తు చేశారు. కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్, స్థానిక ఎంపీటీసీ శోభా, గుండ్ల గుంట పల్లి సర్పంచ్ ఆంజనేయులు, స్థానిక ఉప సర్పంచ్ పండుగౌడు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : కురుమ యువ చైతన్య సమితి నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జి దుడ్డు మహేష్ కురుమ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య 96వ జయంతి వేడుకలను పూలమాలలతో ఘనంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరయ్య కురుమ. వినోద్ యాదవ్. సురేష్ కురుమ. శేఖర్ గౌడ్. ఆంజనేయులు ముదిరాజ్ రాము. గోపి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మరాశి పల్లి లో పర్యటించిన సుంకిరెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని తిమ్మరాశి పల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మరాశి పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

స్ఫూర్తి దాయకుడు శివాజీ మహారాజ్..

నవతెలంగాణ - ఊరుకొండ

భారతీయులకు స్ఫూర్తి దాయకుడు.. మరాఠా యోధుడు భరత మాత కన్న ముద్దు బిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ అని సర్పంచ్ అనితనాగోజి అన్నారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపెట గ్రామంలో శివాజీ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన శివాజీ మహారాజ్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ అనితనాగోజీ హాజరై శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు, దేవాలయ మాజీ చైర్మెన్ నర్సిరెడ్డి, శ్రీ హరి హర జ్ఞాన సరస్వతి దేవాలయ అధ్యక్షులు నాగోజీ, ప్రైమరీ స్కూల్ ఎస్ఎంసి చైర్మెన్ అంజిరెడ్డి, వార్డు సభ్యులు శ్రీను, నాయకులు అశోక్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, భీముడు, హనుమంతు, రాజేందర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం, బాలస్వామి, శ్రీను, శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల పై అవగాహన

బల్మూరు : బల్మూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల స్థాయిపోషణ పక్షం సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంపీపీ వేనేపల్లి అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి, రక్తహీనత గురించి, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో లబ్ధిదారులకు చిరుధాన్యాలపై ఇప్పటికే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో వివరంగా అందరికీ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ తహసిల్దార్ కిస్టియ నాయక్, ఎంపీడీవో దేవన్న, సర్పంచి శివశంకర్ , సూపర్వైజర్స్ అమృతగా భారతి , విజయలక్ష్మి,నిర్మల, గిరిజ పోషణ అభియాన్ కోఆర్డినేటర్ పార్వతీ , అంగన్వాడీ టీచర్స్ మరియు గర్భవతులు, పిల్లలు ఉన్నారు.

మహనీయుల జయంతి వేడుకలను విజయవంతం చెయ్యాలి

కందనూలు : మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబెడ్కర్ జయంతి ఉత్సవాలను నాగర్ కర్నూల్ జిల్లా లో అధికారికంగా ఘనంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని ఆదనపు కలెక్టర్ మోతిలాల్ సూచించారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 24వ తేదీన డా. బి.ఆర్. అంబెడ్కర్ జయంతి ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో సంఘ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి వేడుకలను అధికారులతో పాటు సంఘ నాయకులు కలిసి సమన్వయంతో పని చేసి వేడుకలను విజయవంతం చేసేందుకు సంఘ నాయకులతో కమిటీ ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. జయంతి వేడుకల్లో రాజకీయలకు అతీతంగా మహనీయుల త్యాగాలను వారి సేవలను భావి తరాలు స్మరించుకునే విధంగా మాట్లాడాలని సూచించారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంఘ నాయకుల నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లా డుతూ మహనీయుల జయంతి ఉత్సవాలకు ఉన్నతాధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. కమిటీలో సభ్యులను అణగారిన అన్ని కులాల నుండి సభ్యులుగా చేర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డు కులాల సంక్షేమ అధికారి రాంలాల్, సంఘ నాయకులు కోళ్ల శివ, విజయ్,చెన్నయ్య,పృథ్వీరాజ్, అంతటి కాశన్న జట్టి ధర్మ రాజు పాల్గొన్నారు.

నికితదికుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం..

అచ్చంపేట : అమ్రాబాద్ మండలం మున్నూరు గురుకుల పాఠశాలలో మార్చి 6 తారీఖున చనిపోయిన నికితది ఆత్మహత్య కాదు హత్య అని.. ఆ కుటుంబానికి న్యాయం చేసే వరకు అండగా ఉంటూ.. పోరాటం చేస్తామని నికిత న్యాయ జెఏసి కమిటీ నాయకులు మందకృష్ణ మాదిగ ఇతర రాజకీయ పార్టీ నాయకులు ప్రకటించారు. సోమ వారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడారు. నికితను చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్న నిందితులకు శిక్ష పడేదాకా పోరాటాలు చేస్తామన్నారు. వారికి సహకరిస్తున్న అధికార పార్టీ ప్రజాప్రతిలకు, అధికారులకు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. నిందితులకు సహకరిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే గొల్ల బాలరాజు,ప్రజా అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు రాజకీయ ఉరి తప్పదని హెచ్చరించారు. నిఖీత చనిపోయి 27 రోజులు అవుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎంపీ రాములు విషం పై చర్చించకపోవడం సిగ్గుచేటు అన్నారు. విధంగా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్యా నాయక్ మాట్లాడారు .ప్రజాస్వామ్యంలో న్యాయాన్ని చంపాలని చూస్తున్నారని. రాష్ట్రస్థాయిలో నిఖిత విషయంపైన అఖిలపక్షం సమావేశం నిర్వహించాలని , అదేవిధంగా రాష్ట్ర డిజిపికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే.. నిఖిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని దేశ నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకష్ణ మాట్లాడుతూ.. నికిత కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిఖీత చావు పైన సిట్టి సిట్టింగ్ సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు సతీష్ మాదిగ , గిరిజన సంఘం జిల్లా నాయకులు శంకర్ నాయక్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి కాసిం, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, రామనాథం, కాశన్న యాదవ్, చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

పది పరీక్షలు ప్రారంభం

- 99.7 హాజరు శాతం నమోదు
- కల్వకుర్తిలో ఓఇన్విజిలేటర్ ను పరీక్షల విధుల నుంచి తొలగింపు





నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సీసీ కెమెరాల నిఘాలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. నాగర్ కర్నూలు జిల్లాలో పదవ తరగతి మొత్తం 10,591 విద్యార్థులు ఉన్నారు. పదో తరగతి రెగ్యులర్ లో 10,572 మంది విద్యార్థులకు గాను 10,541 మంది హాజరయ్యారు.పదో తరగతి ప్రైవేట్ విభాగంలో 19 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాలో మొత్తం 61 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఉదయం డిఈఓ కార్యాలయం నుండి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ల అధికారులకు పోలీస్ స్టేషన్లో నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు పై పలు సూచనలు సలహాలను అందజేశారు.అనంతరం జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా పరిశీలకురాలు వెంకట నరసమ్మ, డీఈఓ గందరాజులు, పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు ఫ్లయింగ్ స్క్వాడ బృందాలు జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు 99.7శాతం విద్యార్థుల హాజరు శాతం నమో దైనట్లు డిఈవో తెలిపారు.కల్వకుర్తి పట్టణంలోని నిర్మల విద్యాలయం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ఇన్విజిలేటర్ బ్యాగులో సెల్ఫోన్ ఉన్న కారణంగా రాష్ట్ర పరిశీలకు రాలు వెంకట్ నర్సమ్మ ఆ ఇన్విజిలేటర్ ను పరీక్షల విధుల నుంచి తప్పించారు.పరీక్ష కేంద్రాల్లోకి ఎవరు కూడా సెల్ ఫోన్ లకు అనుమతి లేదని, పరీక్షల విధులు నిర్వహించే ఎవరితో నైన సెల్ఫోన్లు ఉంటే కఠిన చర్యలు ఉంటాయని డిఇఓ హెచ్చరించారు. జిల్లాలో ఎలాంటి ఘటనలు కాకుండా మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు, 38 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు డిఈవో తెలిపారు.

తెలకపల్లి : మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ తెలిపారు. మొత్తం మండలంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 764 మంది విద్యార్థులకి గాను 763 మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్ష రాసినట్లు వారు తెలిపారు. ఒకరు గైరాజరైనట్లు తెలిపారు సెంటర్లవారీగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో193 మంది విద్యార్థులు, తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో163 మంది విద్యార్థులు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో220 మంది విద్యార్థులు, కేకే రెడ్డి ఉన్నత పాఠశాలలో184 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వారు తెలిపారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి డిపార్ట్మెంట్ ఆఫీసర్ చీఫ్ సూపర్డెంట్ తో పాటు ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పరీక్ష సెంటర్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేసినట్లు వారు తెలిపారు.

30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను అతలాకుతలం

కందనూలు : 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను అతలాకుతలం చేస్తున్న టిఎస్పిఎస్సి పేపర్ల లీకేజీ స్కామ్ మీద సీఎం కెసిఆర్ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని. ఇదంతా చూస్తూ ఉంటే అసలు రాష్ట్రానికి సీఎం ఉన్నాడా అనే అనుమానం కలుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ అన్నారు. మహారాష్ట్రకు వెళ్లడానికి అక్కడ వాళ్ళని తీసుకొచ్చి పార్టీలో చేర్చుకోవడానికి టైం ఉంది కానీ నిరుద్యోగుల గురించి పట్టించుకోని తీరిక లేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అరాచక పాలన సాగుతున్నదని. పేద బిడ్డలకు రావలసిన ఉద్యోగాలను పది లక్షల నుంచి రూపాయలు కోటి వరకు అమ్ముకున్నారని ఆరోపించారు. వారికి తగిన న్యాయం చేయకపోతే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, కొత్త శీను. పప్పులి శ్రీనివాసులు. తిరుపతయ్య.శ్రీనివాస్ యాదవ్.రాము.సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.

కందనూలు : జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో చైత్రమాసము ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఈనెల 06-04-2023న గురువారం నాడు ఉదయం 10.30 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలులి నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కండడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు సామూహికంగా ప్రత్యేకంగా గురువారం నాడు ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కిసాన్ మజ్దూర్ సంఘర్షణ యాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

ఈనెల 5వ తేదీన ఢిల్లీలో జరిగే కిసాన్ మజ్దూర్ సంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భోజరాజు శ్రీనివాసులు కోరారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అంతకుముందు భవన నిర్మాణం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ 8 సంవత్సరాల కాలంలో అన్ని రకాల వస్తువుల ధరలను భారీగా పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచాడని మండిపడ్డారు. కార్మిక కర్షకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాదయ్య, సుదర్శన్, వెంకటయ్య తదితరులున్నారు.

కొల్లాపూర్ : మండలం ముక్కిడిగుండం గ్రామంలో బస్టాండ్ చౌరస్తాలో వాల్ పోస్టర్లను తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బి బాల పీర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో రైతులు వెంకటస్వామి, బాలయ్య, చంద్రు నాయక్, మల్లేష్, రాముడు, భాష, రవి, చంద్రయ్య, రాజు, సేవ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శన

- జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

నవతెంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండలం ధ్యాగదొడ్డి గ్రామంలో కంటి వెలుగును సందర్శిం చారు. ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరు రావు నిర్వహించిన ఎన్నో రకాల సంక్షేమ పథకాలలో కంటి వెలుగు కార్యక్రమం ఒకటి అని అన్నారు. 18ఏళ్ల పై బడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకుంటాం : తాహసీల్దార్ యేసయ్య



పానగల్ : భూ కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని తాహసీల్దార్ యేసయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో భూ కబ్జాదారుల నుంచి చెరువును కాపాడాలని నవ తెలంగాణలో ప్రచురమైన వార్తకు స్పందించి కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పానగల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెల్లరాళ్లపల్లి తండాకు చేరుకొని కబ్జాకు గురవుతున్న చెరువును పరిశీలించి కారుకులై కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని తాహసీల్దార్ యేసయ్య పేర్కొన్నారు. రెవెన్యూ బృందం సంఘటన స్థలానికి పరిశీలించారు. భూ కబ్జాదారులు కొట్టిన మట్టిని సీల్ చేశారు. కారుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తాహసీల్దార్ అన్నారు . చెరువుకు సంబంధించిన హద్దులను బూంద్రి చేశారు. చెరువు కబ్జాకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, గ్రామ కార్యదర్శి నర్మదా, ఆయక ట్టుదారులు , గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యా నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారిగా ముషాహిదా బేగం : కలెక్టర్



ధరూర్ : జిల్లా పరిషత్ కార్యాలయంలో పనిచేసే ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ముషాహిదా బేగంను జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారిగా నియమించినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుంచి ముఖ్య కార్యనిర్వాణా అధికారిగా ముషాహిదా బేగం బాధ్యతలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఉత్తర్వుల ఆదేశానుసారం 02.04.2023 న ముఖ్య కార్య నిర్వాహణ అధికారి జిల్లా ప్రజా పరిషత్ జోగుళాంబ గద్వాల యొక్క భాధ్యతలు తీసుకోవడం జరిగిందని ముషాహిదా బేగం తెలిపారు.

నేడు ధరూర్‌లో ఆత్మీయ సమ్మేళన సమావేశం

ధరూర్ : మండల కేంద్రంలో ధరూర్ మండలం చింతరేవుల చౌరస్తాలో మంగళవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విచ్చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని స్థాయిల చైర్మన్లు, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో, వ్యవసాయ మార్కెట్ యార్డ్ రైతుబంధు, ఆలయ కమిటీ డైరెక్టర్స్ మండలం పార్టీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, కార్యవర్గ సభ్యులు, నాయకురాలు, మండలం పార్టీ యూత్ అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,యూత్ సభ్యులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

బార్ సోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా లక్ష్మణ్



అలంపూర్ : ఉండవెల్లి మండల పరిధిలోని ప్రాగటూర్ గ్రామానికి చెందిన సింగరాజు లక్ష్మణ్ కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా పోటీచేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం బాధ్యతలు చేపట్టారు. సింగరాజు లక్ష్మణ్ 2010లో కర్నూలు బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా రిజిస్టర్ చేయించుకున్నాడు. వృత్తిరీత్యా పలు రకాల కేసుల్లో ప్రతిభ కనబరుస్తూ తనకంటూ ఒక గుర్తింపు పొందారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగాను, కర్నూల్ నగర ప్రధాన కార్యదర్శిగాను పనిచేస్తూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ తోటి న్యాయవాదులతో గుర్తింపు దక్కించుకున్నారు. దీంతో 2023-2024 సంవత్సర కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లా జాయింట్ సెక్రెటరీగా పోటీ చేశారు. పోటీకి ఎవరు ముందుకు రాకపోవడంతో సింగరాజు లక్ష్మణ్ ఆ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్నూల్ బార్ సోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీ జెండాను ఆవిష్కరించాలి

ధరూర్ : భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావం సందర్భంగా ఈ నెల 6న ప్రతి పోలింగ్ బూతులలో 592 పోలింగ్ బూతులలో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి కోరారు. గద్వాల పట్టణంలోని డీకే. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ. సామాజిక సేవ కార్యక్రమాలు దీనికి ముఖ్యంగా మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు ప్రతి పోలింగ్ బూత్‌లను బీజేపీ జెండా ఎగురవేసే విధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే ,అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, కౌన్సిలర్లు శ్రీరాములు, రజక జయశ్రీ, అసెంబ్లీ కో కన్వీనర్ శ్యామ్,రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యులు నెమలి కంటి అంజి,పట్టణ ప్రధాన కార్యదర్శి %ఎఎ%.సత్యం,బిజెపి ఫుల్ టైమర్ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు,కొత్త గణేష్, చిన్న తదితరులు ఉన్నారు...

వైకుంఠధామని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



కృష్ణ : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో నిర్మించిన స్మశాన వాటికను సోమవారం మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ పూర్ణిమ పాటిల్, సర్పంచి రాధా మహదేవ్, జెడ్పీటీసీ తనయుడు శివరాజ్ పాటిల్, కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో వైకుంఠధామాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని అన్ని గ్రామాలలో అమలు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమర్ దీక్షిత్, మాజీ సర్పంచ్ మహదేవ్, నారాయణ భట్, పండితులు ప్రాఫుల్, మహేష్, నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

గట్టు : మండలంంలోని ఇందుహిసి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత మొద్దు భీమన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు . ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ , ఎంపీపీ విజయ్, మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ నాయకులు ఎస్ రాము, జీ. కృష్ణ, వీరారెడ్డి, కిష్టప్ప, బజారి, రమేష్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కృష్ణ : కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. సోమవారం కృష్ణ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మండలానికి వచ్చిన 83 కళ్యాణ లక్ష్మి, ఒక్క షాదీ ముబారక్ చెక్కులను అర్హులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడబిడ్డల కొరకే ప్రత్యేకంగా అమలు చేస్తున్న పథకాలు పేదంటే ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్, జెడ్పీటీసీ తనయుడు శివరాజ్ పాటిల్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ, సర్పంచులు వై శివప్ప, రామకృష్ణ ధని, రాధ మహదేవ్, బీఆర్ఎస్ కార్యదర్శి మోనేష్, పార్టీ నాయకులు నాగప్ప, గజ్జి ఆంజనేయులు, మహదేవ్, తిప్పయ్య, మేకల సురేష్, చెన్నయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పదో తరగతి విద్యార్థులను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

ఎస్సీ వసతి గృహ పదో తరగతి విద్యార్థులను కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. జిల్లాలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల వసతి గృహములలో ఉంచి 2022లో పదో తరగతి వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను కలెక్టర్ తన ఛాంబర్ లో శాలువా కప్పి అభినందించారు. విద్యార్థులకు ఫాస్ట్ ట్రాగ్ చేతి గడి యారములు బహుమతిగా అందించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కన్యాకుమారి తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా పదో తరగతి వార్షిక పరీక్షలలో వసతి గృహ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషిచేసి పేట జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థులు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి కన్యాకుమారి పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించాలి : కలెక్టర్



మల్దకల్: గద్వాల: పది పరీక్షలు నిర్భయంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, విశ్వ భారతి స్కూల్ లో ఏర్పాటు చేసిన పది పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యసన పాఠశాలలో 240 మంది విద్యార్థులకు 240 మంది హాజరయారని, విశ్వ భారతి పాఠశాలలో 240 గాను 238 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరు అయ్యారని తెలిపారు. సీసీ కెమెరాలను చెక్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తుగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సిరాజుద్దీన్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా వ్యాప్తంగా సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీఈవో లియాకత్ అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిరోజు విద్యార్థులు 30 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. మొత్తం 7569 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసీ ఉండగా 7539 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. 30 మంది పరీక్షలకు హాజరు కాలేదని అన్నారు. ప్రైవేట్ లో 7 మంది విద్యార్థులు గైరాజరైనట్లు తెలిపారు.

కృష్ణ : మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉండడంతో విద్యార్థులు 9 గంటల లోపే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు, గతంలో 11 పేపర్ల పరీక్షలు ఉండగా ఈసారి ఆరు పేపర్ల పరీక్షలు మాత్రమే ఉన్నాయి, పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. మండలంలో పరీక్ష కేంద్రంలో 283 విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు ఒక్కరు మాత్రమే గైర్హాజరైనట్లు పరీక్షా కేంద్ర సూపరింటెండెంట్ అమీరుద్దీన్ తెలిపారు.

ఊట్కూర్ : మండలంలోని బాలుర బాలికల ఉన్నత పాఠశాల, పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం మూడు పది పరీక్ష కేంద్రాల్లో మొత్తం 506 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావాల్సిందిగా ఉండగా 506 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని చీఫ్ సూపరింటెండెంట్లు చంద్రశేఖరయ్య , సత్యనారాయణ, దత్తాత్రేయ ,నర్సింలు తెలిపారు. పరీక్షల కేంద్రాల దగ్గర 144 సెక్షన్ పోలీసు విధించారు. పరీక్షలు సాఫీగా జరిగినట్లు అధికారులు తెలిపారు.

మల్దకల్: గద్వాల పట్టణంలో పది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. గద్వాల పట్టణంలో ని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.గద్వాల పట్టణంలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి.





దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి : జెడ్పీ చైర్‌పర్సన్



మల్దకల్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా పరిషత్ చైర్మన్ సరిత అన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి నడిపించి తెలంగాణ కొరకు పాటుపడిన దొడ్డి కొమరయ్యను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడంపట్ల ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అయన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్లాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎస్సీ కార్పోరేషన్ రమేష్ బాబు, డీపీఆర్ ఓ చెన్నమ్మ, ఏ ఓ యాదగిరి, సుపరింటెండెంట్ వరలక్ష్మి, రాజు, బీసీ వెల్ఫేర్ , కల్లెక్టరేట్ సిబంది , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రెడ్డి కొమరయ్య చిత్రపటానికి కలెక్టర్ మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన సాయిధరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య 1927 ఏప్రిల్ 3 న జన్మించారని చిన్నతనం నుంచి దొడ్డి కొమరయ్య నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి, డీఆర్డీఏ గోపాల్ నాయక్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో నర్సింగ్ రావు పాల్గొన్నారు.



యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పాండర్ శిక్షణ పై అవగాహన పెంచుకోవాలి

మల్దకల్: అత్యవసర సమయంలో మనం అందించే యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పండర్ శిక్షణ ద్వార ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చునని జిల్లా ఎస్పీ కె. సృజన అన్నారు. ఎవరైనా యాక్సిడెంట్స్, హార్ట్ హటాక్, ఫిట్స్, పాము కాటుకు , కరెంట్ షాక్ కు గురై నప్పుడు ఆ అత్యవసర సమయంలో మనం అందించే యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పండర్ శిక్షణతో ఎంతో మంది ప్రాణాలను కాపాడగలం అని జిల్లా ఎస్పీ శ్రీమతి కె. సృజన అన్నారు. సోమవారం ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ , రోడ్ సేఫ్టీ వింగ్ గ్రీన్ హెల్త్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో ఇటిక్యాల మండల కొదండాపూర్ పోలీస్ స్టేషన్ దగ్గర గల రైతు వేదిక భవనంలో యాక్సిడెంట్ జరిగినప్పుడు లేదా ఎవరికైనా హార్ట్ హటాక్ లేదా ఫిట్స్ వచ్చినప్పుడు , పాము కాటు, కరెంట్ షాక్ కు గురైనప్పుడు, మొదటగా మనం చేయాల్సిన సపోర్ట్ వ ప్రథమ చికిత్సపై పోలీస్ సిబ్బందికి, హై వే అథారిటీ సిబ్బందికి, పెట్రోల్ బంకులలో పని చేసే సిబ్బందికి, ఆటో, కార్ వాహనాల డ్రైవర్లకు, ప్రజలకు యక్సిడెంట్ ఫస్ట్ రెస్పండర్ ట్రైనింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్ యాక్సిండెట్ జరిగిన సమయంలో ఎలాంటి చికిత్స అందించి క్షతగాత్రులను కాపాడాలో తెలియజేశారు.కార్యక్రమంలో డీసీ ఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , శాంతినగర్ సి. ఐ శివ శంకర్ , గద్వాల్ సీఐ చంద్ర శేఖర్, కోదండ పురం, మనోపాడ్, ఉండవల్లి ఎస్సై లు వెంకట స్వామి, సంతోష్, బాలరాజు, పోలీస్ సిబ్బంది, హై వే అథారిటీ సిబ్బంది, పెట్రోల్ బంకుల సిబ్బంది, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

గద్వాల్ అభివృద్ధికి బాటలు వేద్దాం - గొంగళ్ల రంజిత్ కుమార్...

నవతెలంగాణ -మల్దకల్

మండలంలోని గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో 18వ రోజు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర సోమవారం ఉదయం మల్దకల్ మండలం పాల్వాయి, పెద్దపల్లి, బూడిదపాడు గ్రామం వరకు కొనసాగింది. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత సాయంత్రం అమరవాయి, సద్దలోనిపల్లి,మంగంపేట, మల్దకల్ మండల కేంద్రం మీదుగా పాదయాత్ర కొనసాగింది. నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా పాల్వాయి, అమరవాయి, సద్దలోనిపల్లి,గ్రామస్తులు మహిళామణులు హారతులు పట్టి వీరతిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. బూడిదపాడు గ్రామంలో గొంగళ్ల రంజిత్ కుమార్ తాపీపట్టి మెస్త్రీపని చేశారు. మల్దకల్ మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ గారికి గ్రామస్తులు గజమాల సమర్పించి ఘన స్వాగతం పలికారు. అమరవాయి గ్రామంలోని గొంగళ్ల రంజిత్ కుమార్ ఎడ్లతో దుక్కి దున్నారు. అనంతరం అమరవాయి గ్రామంలో గొంగళ్ల కి గ్రామస్తులు ఎడ్లబండిపై పెద్ద ఎత్తున ఊరేగింపు చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్,నజుముల్లా,కార్యదర్శి తిమ్మప్ప,సోషల్ మీడియా ఇంచార్జి శేషంపల్లి ఆంజనేయులు, ఆశన్న, లక్ష్మన్న,చిన్న రాముడు, కె.పి. రామకృష్ణ, నాయకులు వీరేష్,నాగేష్, అవనిశ్రీ,రంగస్వామి, పరుషరాముడు,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప,ప్రధాన కార్యదర్శి రాము,ఆర్గనైజింగ్ సెక్రెటరీ శాంతన్న,గట్టు మండల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్,వెంకట్రాములు, జమ్మన్న,నరసింహులు,కె.టి.దొడ్డి మండల నాయకులు అంజి,భీమన్ గౌడ్,హనుమంతు రెడ్డి,ఏసన్న, రాము,ఎల్లేష్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రానికి ..సొంత ఖర్చులతో వెహికల్ ఏర్పాటు



ధన్వాడ : గునముక్ల, మంత్రోనిపల్లి, ఎంనోనిపల్లి 10వ తరగతి విద్యార్థుల పరీక్షల నిమిత్తం గునముక్ల హై స్కూల్ నుంచి ధన్వాడ ఎగ్జామ్ సెంటర్ వరకు బస్సు సర్వీస్ గురించి నారాయణపేట డిపో మేనేజర్ కు ఫోన్లో రిక్వెస్ట్ చేసిన కూడా వారు సర్వీస్ వేయనందుకు బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి తన స్వంత ఖర్చుతో పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకునేందుకు వెహికల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు ప్రవీణ్‌రెడ్డి ని అభినందించారు.

ఘనంగా బీరప్ప బండరు మహొత్సవం : ఎమ్మెల్యే



ఊట్కూర్ : మండలంలోని పెద్ద జట్రం గ్రామంలో బీరప్ప బండారు మహొత్సవం కార్యక్రమం ఘనంగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవరి మల్లప్ప పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, బీఆర్ఎస్ మండల నాయకులు నాగిరెడ్డి ,సాయిలు గౌడ్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , స్థానిక ప్రజాప్రతినిధులు , వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కు అందజేత



మల్దకల్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ 7 వార్డ్ చెందిన లబ్దిదారులు వెంకటలక్ష్మి ,రాములు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్‌ల చేతుల మీదుగా సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.60,000ల చెక్కును బాధితులకు అందజేశారు.

కొత్త హంగులతో స్మృతి వనం పార్క్

నవతెలంగాణ - ధరూర్



గద్వాల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులోని రాజీవ్ మార్గ్ స్మృతి వనం పార్కును గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహాయ, సహకారాలతో కొత్త హంగులతో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ స్మృతివనం పార్కును ముస్తాబు చేయిస్తున్నారు. సోమవారం మహిళలకు,చిన్నారుల కోసం ప్రత్యేకంగా చేస్తున్న స్మృతి వనం పార్క్, ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ. స్మృతి వనంలో ప్రత్యేకంగా మహిళల కోసం ఓపెన్ జిమ్, చిన్నారులు కోసం ఆట సామాగ్రి లను అన్ని హంగులతో నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల చివరిలోనే పార్క్ ప్రారంభోత్సవానికి అని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకీ తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ పార్కును సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ టీ.శ్రీను నరహరి శ్రీనివాసులు శ్రీమన్నారాయణ, పార్టీ నాయకులు బొట్టు సుధాకర్ , రిజ్వాన్ ,మున్సిపల్ అధికారులు, డీఈఏఈ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు కృషి : ఎమ్మెల్యే చిట్టెం

నవతెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ ప్రభుత్వం పేదల అభివృద్ధితోపాటు ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని పెద్ద జట్రం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ చేపట్టిన ఉచిత కంటి వెలుగు పరీక్షలను ప్రజలు సద్వినియోగం పరుచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు , బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించేపథకాలను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ - ఊట్కూర్

ప్రజలు పోస్టు ఆఫీసుల ద్వారా అందించే పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పోస్టర్ డివిజన్ సూపరింటెండెంట్ హనుమంతు ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే త్రైమాసికానికి (ఏప్రిల్ నుంచి జూన్)ఉదారం వడ్డీ రేట్లు పెంచడం ద్వారా ఆర్థిక స్వావలంబనకు ఊత మిచ్చింది. ఈ పెంచిన వడ్డీ రేట్లు జూన్ 30 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు పోస్ట్ ఆఫీసుల ద్వారా అందించబడే ఈ పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందాలని కోరారు.